## హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు



కేక్‌కట్ చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

గజ్వేల్, జూన్ 2: మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ముందస్తుగా ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కేక్‌కట్ చేయించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి తదితరులు ఎమ్మెల్యే హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

### ● హ్యాపీ బర్త్ డే హరీశన్న..




మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పుట్టిన రోజు సందర్భంగా అభిమాని, బీఆర్‌ఎస్ నాయకుడు ఉప్పల వెంకటరమణ ముదిరాజ్ ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నాడు. ఒడిశా రాష్ట్రంలోని పూరీ తీరంలో 'హ్యాపీ బర్త్‌డే హరీశన్న' అంటూ సైకత శిల్పం రూపొందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ తన అభిమానాన్ని తెలియజేశాడు. – ఖమ్మం, జూన్ 2

## గ్రామదేవతల దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, జూన్ 2: గ్రామ దేవతల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కాస్గల్‌లో బొడ్రాయి పండుగ నిర్వహించారు. ఈ ఉత్సవానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఆయన గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొమురయ్య, నాయకులు చంద్రారెడ్డి, మాల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీధర్, కనకయ్య, అంజి యాదవ్, కరుణాకర్ పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



ములుగు: భూమిపూజ చేస్తున్న డాక్టర్ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి

ములుగు, జూన్ 2: మండల పరిధిలోని మామిడ్యాల్‌లో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సోమవారం భూమి పూజ చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పూడూరి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజి ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శులు నర్సంపల్లి అర్జున్‌గౌడ్, పెద్దబాల్ లావణ్యఅంజన్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు బొల్లెపల్లి బాలకృష్ణ, మహదేవుని శ్రీనివాస్ గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ**

గజ్వేల్, జూన్ 2: పట్టణంలోని ఎర్రకుంట సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సోమవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నర్సారెడ్డి, హనుమంతరావు, ముదిరాజ్ సంఘం నాయకులు గుంటుక మల్లేశం, గుంటుక రాజు, కొట్టాల యాదగిరి, శ్రీనివాస్, అంజనేయులు, సుధాకర్, గుంటుక రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్: పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ భూమిపూజలో పాల్గొన్న యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి

## నూతన గృహప్రవేశానికి హాజరైన బక్కి వెంకటయ్య



బోరెం రాజేశ్వర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బక్కి వెంకటయ్య


మిరుదొడ్డి/అక్బర్‌పేట భూంపల్లి జూన్ 2: అక్బర్‌పేట భూంపల్లి మండలం మోతెలో సోమవారం బీఆర్‌ఎస్ నాయకుడు బోరెం రాజేశ్వర్ గృహప్రవేశం చేశారు. కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్, నాయకులు కనకయ్య, పోచయ్య, బాల్‌నర్సు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


## స్వచ్ఛత, పారిశుధ్యంపై దృష్టి సారించాలి



అవగాహన ర్యాలీలో పాల్గొన్న కమిషనర్, సిబ్బంది

దుబ్బాక, జూన్ 2: స్వచ్ఛత, పారిశుధ్యంపై ప్రతిఒక్కరూ దృష్టి సారించి స్వచ్ఛ దుబ్బాక కోసం కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం దుబ్బాక పట్టణంలో స్వచ్ఛత, పారిశుధ్యం, ప్రజారోగ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. 'వంద రోజులలో 50 కార్యక్రమాలు' అనే బృహత్ ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఇవి సెప్టెంబరు 10 వరకు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్, మెప్మా జీవో సరిత, సిబ్బంది పాల్గొన్నారు.






సిద్దిపేట: క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మంత్రి పొన్నం, అధికారులు



దుబ్బాక: క్యాంప్ ఆఫీసులో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

# కేసీఆర్‌తోనే తెలంగాణ సుభిక్షం

**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి**

దుబ్బాక, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర సాధన, అభివృద్ధి బీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యపడిందని దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. సమైక్యాంధ్ర పాలకుల నిరంకుశ పాలనకు చరమ గీతం పాడి తెలంగాణ ప్రజలకు పరిపాలన సౌలభ్యంతో పాటు స్వేచ్ఛా వాయువులు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణ ఆవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం దుబ్బాకలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం, వంద పడకల దవాఖాన, గాంధీ విగ్రహం వద్ద జెండావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు నివాళులర్పించారు.

**కలెక్టరేట్‌లో...**

సిద్దిపేట, జూన్ 2: కలెక్టరేట్‌లో రాష్ట్ర ఆవతరణ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీఆర్‌ఎఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఎవో అబ్దుల్ రెహమాన్, అధికారులు పాల్గొన్నారు. సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఏఆర్ అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్ ఆవిష్కరించారు.

**సిద్దిపేట మినీ స్టేడియంలో..**

పట్టణంలోని ఆచార్య జయశంకర్ క్రికెట్ స్టేడియంలో జరిగిన అవతరణ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. కలెక్టర్ మనుచౌదరి, సీపీ అనురాధ, అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, అబ్దుల్ హమీద్‌లతో కలిసి పాల్గొన్నారు. రంగధాంపల్లి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ముస్తాబాద్ చౌరస్తాలోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సిద్దిపేట: కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



గజ్వేల్: అక్కారంలో మొక్క నాటుతున్న హరితసేన జిల్లా ఇన్‌చార్జి రాజేశ్వర్‌రావు



సిద్దిపేట: మున్సిపాలిటీలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కడవేర్గు మంజులారాజనర్సు



చేర్యాల: పట్టణంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు



బెజ్జంకి: బెజ్జంకిలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి



గజ్వేల్: పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో వేడుకల్లో పాల్గొన్న ఏసీపీ నర్సింహులు, సిబ్బంది



అక్కన్నపేట: అక్కన్నపేటలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



కొండపాక: మండల కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మిరుదొడ్డి: తహసీల్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి



కోహెడ: తహసీల్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్, కార్యాలయ సిబ్బంది



వర్గల్: మైలారం గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న గ్రామస్తులు



జగదేవపూర్: తహసీల్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ నిర్మల



కొమురవెల్లి: తహసీల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ దివ్య, కార్యాలయ సిబ్బంది



ములుగు: ములుగు పీఏసీఎస్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న చైర్మన్ అంజిరెడ్డి, సిబ్బంది



మద్దూరు: మద్దూరు జీపీ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో రామ్మోహన్

## అన్నదాన సత్రానికి విరాళం



విరాళం చెక్కును ఈవోకు అందిస్తున్న రాజయ్యఅనసూయ దంపతులు

చేర్యాల, జూన్ 2 : కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామివారి క్షేత్రంలో నిర్వహిస్తున్న అన్నదాన సత్రానికి జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లికి చెందిన అముర రాజయ్యఅనసూయ దంపతులు రూ.1,00,116 విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కార్యాలయంలో ఈవో అన్నపూర్ణకు విరాళానికి సంబంధించిన చెక్కును అందించారు. ఈవో మాట్లాడుతూ మల్లన్న క్షేత్రాభివృద్ధికి దాతలు ముందుకువచ్చి విరాళాలు అందిస్తున్నారని, దాతల విరాళాలతో భక్తులకు మరిన్ని వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులున్నారు.


## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



చెక్కులు అందజేస్తున్న కోల సద్గుణరవీందర్

కొండపాక(కుకునూరు పల్లి), జూన్ 2 : కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లికి చెందిన పలువురు అనారోగ్యంతో దవఖానలో చికిత్స పొందగా బాధితులకు ప్రభు త్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం ఎన్‌ఆర్‌జీఎస్ మాజీ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణరవీందర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సంపత్ యాదవ్, మహేశ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రుల మృతితో అనాథలైన పిల్లలు



అంత్యక్రియలు నిర్వహిస్తున్న పవన్

గజ్వేల్, జూన్ 2: పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీలోని పల్లెపహాడ్‌కు చెందిన గుడూరి రమేశ్ అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. గతేడాది అతని భార్య పద్మ అనారోగ్యంతో మృతిచెందింది. తల్లిదండ్రుల మృతితో వారి పిల్లలు తొమ్మిదేండ్ల పవన్, ఆరేండ్ల వరుణ్‌లు అనాథలయ్యారు. కొన్ని రోజులుగా రమేశ్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా ఆర్థిక ఇబ్బందులతో చికిత్స చేయించుకోలేని పరిస్థితి ఉండడంతో పరిస్థితి విషమించి మృతిచెందాడు. పిల్లల బాగోగులు చూసేవాళ్లు లేకపోవడంతో అనాథలయ్యారని గ్రామస్తులు తెలిపారు. తండ్రి అంత్యక్రియలు కూడా చేయలేని పరిస్థితి ఉండడంతో తామే చందాలతో ఆఖరితంతును పూర్తిచేశామని తెలిపారు. అనాథలైన చిన్నారులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు

జగదేవపూర్, జూన్ 2: నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన ఎరువులు విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని గజ్వేల్ సీఐ మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రం జగదేవపూర్‌తో పాటు మునిగడపలో ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఎస్‌ఐ చంద్రమోహన్ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దని, విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా రసీదు పొందాలని సూచించారు. రైతులను మోసం చేయాలని చూసే దుకాణాదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

**కుకునూరుపల్లిలో..**

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 2: నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని గజ్వేల్ ఏసీపీ నర్సింహులు హెచ్చరించారు. సోమవారం కుకునూరుపల్లిలో ఎరువుల దుకాణ యాజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్‌లలో వివరాలు ఖచ్చితంగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితులతో రైతులకు విడి విత్తనాలను విక్రయించవద్దని సూచించారు. కాలం చెల్లిన విత్తనాలు, పురుగుల మందులు, విడి విత్తనాలు విక్రయించేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధిగా రసీదు ఇవ్వాలని సూచించారు. సమావేశంలో కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

**నేడు మూల విత్తనాల కిట్ల పంపిణీ**

జగదేవపూర్, జూన్ 2: మండలంలో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు ఆచార్య జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన విత్తనాల కిట్లను మంగళవారం జగదేవపూర్ రైతు వేదికలో అందించనున్నట్లు ఏవో వసంతరావు తెలిపారు. ఈ మూల విత్తనాల కిట్లను ఒక్కో గ్రామంలో ముగ్గురు చొప్పున ఎంపిక చేసి అందించనున్నట్టు తెలిపారు.


## మొక్కలునాటి సంరక్షించాలి



మొక్క నాటుతున్న నాయకులు

జగదేవపూర్, జూన్ 2: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని హరితసేన సిద్దిపేట ఇన్‌చార్జి రాజేశ్వరరావు అన్నారు. సోమవారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు పుట్టినరోజును సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ ఎంపీ జోగినిపల్లి సంతోష్‌కుమార్ ఆలోచనల మేరకు జగదేవపూర్ ఎల్లమ్మ దేవాలయం వద్ద హరితసేన జగదేవపూర్ ఇన్‌చార్జి తీగుల్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీకాంత్, హరిబాబు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలతో ఎంవోయూ



ఒప్పందం కుదుర్చుకుంటున్న మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు

గజ్వేల్, జూన్ 2: ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలతో ఐక్యూఏసీ ఆధ్వర్యంలో ఎర్త్‌బాక్స్ వెంచర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ సోమవారం ఎంవోయూ కుర్చుకున్నారు. ఈ ఎంవోయూ ప్రకారం 610 కిలోల రీసైక్లబుల్ పేపర్ వేస్ట్‌ను ఎర్త్‌బాక్స్ సంస్థకు కళాశాల ప్రిన్సిపల్ అనిత అబ్రహం ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు అందజేశారు. ఈ ఎంవోయూ ద్వారా కళాశాల పర్యావరణం పట్ల తమ బాధ్యతను చాటిందని, హరిత పద్ధతులను ప్రోత్సాహించడంలో కళాశాల ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ లక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

చేర్యాల, జూన్ 2: మండలంలోని వీరన్నపేటలో ఈనెల 3న ఆర్‌వీఎం దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత మెగా భారీ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ కొండపాక భిక్షపతి తెలిపారు. గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించే శిబిరంలో ఉచిత వైద్య సేవలు, పరీక్షలతో పాటు అవసరమైన మందులు ఇస్తారన్నారు. వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రవాణా శాఖ అధికారిగా లక్ష్మణ్

సిద్దిపేట టౌన్, జూన్ 2: సిద్దిపేట జిల్లా రవాణా శాఖ ఇన్‌చార్జి అధికారిగా లక్ష్మణ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన పురుషోత్తం కిస్టోఫర్ ఉద్యోగ విరమణ పొందారు. ఆయన స్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న లక్ష్మణ్‌ను ఇక్కడికి నియమిస్తూ రవాణా శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. లక్ష్మణ్‌ను ఎంవీఐ శంకర్ నారాయణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అందెశ్రీ చిత్రపటానికి క్షీరాభిషేకం

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 2: రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీకి రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటి నగదు పురస్కారాన్ని అందజేసింది. దీంతో అందెశ్రీ స్వగ్రామమైన మద్దూరు మండలంలోని రేబర్తిలో అందెశ్రీ చిత్రపటానికి ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మ ఐలయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందెశ్రీకి నగదు పురస్కారాన్ని అందించడం హర్షణీయమన్నారు.

## బెజ్జంకి ఎస్ఐ గా తిరుపతిరెడ్డి

బెజ్జంకి, జూన్ 2: బెజ్జంకి ఎస్ఐగా తిరుపతిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట త్రిటౌన్ ఎస్ఐగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై బెజ్జంకి వచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజలు, నాయకులు సహకరించాలని కోరారు.

## 'కొండా'కు భారతరత్న ప్రకటించాలి

సిద్దిపేట టౌన్, జూన్ 2: దేశ స్వాతంత్ర్యం, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో తనదైన ముద్రవేసిన కొండా లక్ష్మణ్ బాపూజీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీశ్ డిమాండ్ చేశారు. సోమవారం నాడాయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేటలోని లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముదిగొండ శ్రీనివాస్, బూర మల్లేశం, భిక్షపతి, శ్రీహరి, బాల్‌రాజ్, నాగరాజు, అశోక్, రవితేజ, ఆంజనేయులు, ప్రసాద్ పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

కొమురవెల్లి, జూన్ 2: కొమురవెల్లి మండలంలో నేటి నుంచి ఈనెల 17వరకు గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దివ్య తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ జూన్ 3న పోసాన్‌పల్లి, 4న గురువన్నపేట, 5న తపాస్‌పల్లి, 6న ఐనాపూర్, 9న రసూలాబాద్, 10న రాంగసార్, 11న కిష్టంపేట, 12న లెనిన్‌నగర్, 13న మర్రిముచ్చాల, 16న గౌరాయపల్లి, 17న కొమురవెల్లిలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**నంగునూరు మండలంలో...**

నంగునూరు, జూన్ 2: మండల వ్యాప్తంగా ఈనెల 3నుంచి 19వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ సరిత సోమవారం ప్రకటనలో తెలిపారు. తహశీల్దార్, ఆర్ఐ రెండు టీమ్‌లుగా ఏర్పడి రెవెన్యూ సదస్సుల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. 3న నాగరాజుపల్లి, మైసంపల్లి, 4న అంక్షాపూర్, నర్మెట(అప్పాలయచెరువు), 5న ఘనపూర్, నర్మెట, 6న ఖానాపూర్, ఖాతా, 9న పాలమాకుల, వెంకటాపూర్, 10న రాజగోపాల్‌పేట, అక్కెనపల్లి, 11న గట్లమల్యాల, ముండ్రాయి, 12న గట్లమల్యాల(సంతోష్‌నగర్), రాంపూర్, 13న నంగునూరు(సిద్దన్నపేట), మగ్దూంపూర్, 16న కొండంరాజుపల్లి, నంగునూరు, 17న బద్దిపడగ, తిమ్మాయిపల్లి, 18న బద్దిపడగ(దర్గపల్లి), కోనాయిపల్లి, 19న బద్దిపడగ(జేపీ తండా) గ్రామాల్లో సదస్సులు ఉంటాయని తెలిపారు.

## సామాన్యుడి నెత్తిన రూ.57405 కరెంట్ బిల్లు



మిరుదొడ్డి, జూన్ 2: గృహలక్ష్మి పథకం కింద జీరో బిల్లు రావాల్సి ఉండగా వచ్చిన బిల్లును చూసి విద్యుత్ వినియోగదారుడు షాకయ్యాడు. మండల కేంద్రమైన మిరుదొడ్డికి చెందిన రైతు పూస స్వామికి మే నెల కరెంట్ బిల్లు రూ.57405లు వచ్చింది. దీంతో బిల్లును చూసిన రైతు లబోదిబోమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నీ కష్టాలు ఉన్నాయని ఇవేదన వ్యక్తం చేశాడు. కాగా, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీధర్‌ను వివరణ కోరగా రీడింగ్ మిషన్‌లో సాంకేతిక లోపంతో ఆ విధంగా బిల్లు వచ్చిందని తెలిపారు. మంగళవారం మళ్లీ తిరిగి బిల్లు తీస్తామని చెప్పారు.